తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
22 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 128
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ప్రపంచానికి ఆశాకిరణంగా భారత్


- ఆర్థిక ఇబ్బందుల్లో సమర్థ పనితీరు
- దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ది
- 'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో మోడీ

న్యూఢిల్లీ,
ప్రపంచం మొత్తం కొవిడ్, యుద్దాలు, ఆర్థిక సంక్షోభాలతో ఇబ్బంది పడుతున్న వేళ కూడా మన దేశంలో 'భారత్ శతాబ్ది' గురించి ఆలోచిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన 'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో ప్రారంభోపన్యాసం చేశారు.
-మిగతా 3 లో

# పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం

- దేశ భద్రత, ప్రజల రక్షణలో  పోలీసుల పాత్ర ఎనలేనిది
- పజలు  ప్రశాంతంగా ఉంటున్నారంటే పోలీసులే కారణం
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
- మరణించిన పోలీస్ కుటుంబాలకు 2కోట్ల వరకు సాయం
- అమరపోలీసులకు నివాళి అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్ర అభివృద్ధిలోనూ పోలీసులదే కీలక బాధ్యత



హైదరాబాద్,
శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం
-మిగతా 3 లో



## గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

- మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ


న్యూఢిల్లీ
తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ
-మిగతా 3 లో



## సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

- చెత్త తరలింపు..విద్యుత్ ఉత్పత్తిపై పరిశీలన
- అతిపెద్ద మాపో ప్లాంట్ పనితీరుపై అధ్యయనం

హైదరాబాద్,
దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త
-మిగతా 3 లో



## ప్రశాంతంతగా తొలిరోజు గ్రూప్-1 పరీక్షలు

అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం

హైదరాబాద్,
తెలంగాణలో తొలిరోజు గ్రూప్-1 పరీక్ష ముగిసింది. పరీక్షకు వెళ్లే అభ్యర్థులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. పరీక్షను వాయిదా వేసేందుకు నిరాకరించింది. దీంతో షెడ్యూల్ ప్రకారం
-మిగతా 3 లో

# బండి, రేవంత్ ఇద్దరూ దోస్తులే



- గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం
- సుప్రీంకోర్టు కేసును తిరస్కరించలేదు
- దీనిపై న్యాయ పోరాటం ఉధృతం చేస్తాం
- విద్యుత్ ఛార్జీలు పెంచితే ఊరుకోం
- మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,
గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.
-మిగతా 3లో

## మూసీపై పూటకోమాట


- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీష్ ఫైర్
- కుట్రలను బట్టబయలు చేస్తామని హెచ్చరిక



హైదరాబాద్
మూసీ ప్రక్షాళనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూటకోమాట మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.
-మిగతా 3 లో

## మనదేశంలో ఓ మాదరిగా.. వారి దేశంలో మరోమాదిరి

- అందుకే దైత్యవేత్తలను కెనడా నుంచి రప్పించాం
- కెనడా తీరుపై అసమనం వ్యక్తం చేసిన మంత్రి జైశంకర్



న్యూఢిల్లీ,
భారత దౌత్యవేత్తలపై కెనడా ప్రభుత్వ చర్యలతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించిన క్రమంలో..తాజా పరిణామాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్
-మిగతా3 లో



## విమానయాన భద్రతలో ప్రభుత్వం రాజీపడదు

- బెదిరింపు కాల్ చేసేవారికి జీవిత ఖైదు
- విమానయాన చట్టాల సవరణకు యత్నిస్తున్నాం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ,
విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని నో ఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన సోమవారం విలేకర్ల సమావేశంలో
-మిగతా 3 లో

# మద్యం మత్తులో భార్యతో గొడవ

గొంతు కోసం భార్యను హత్యచేసిన దుర్మార్గుడు



**తరంగాలు విజయవాడ,**
మద్యం మత్తులో భార్యను హతమార్చాడో భర్త. ఈ ఘటన విజయవాడ టూ టౌన్ కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ నగీనా అనే మహిళ తన భర్త బాజీతో కలిసి కంసాలిపేటలో నివాసం ఉంటోంది. బాజీ పెయింటర్.. నగీనా ఓ సమోసాల తయారీ కేంద్రంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బాజీ మద్యానికి బానిసై రోజూ భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఆమెతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలోనే కత్తితో నగీనా గొంతు కోసి హతమార్చాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. బాజీని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జివో 29 వల్ల బిసిలకు అన్యాయం

-గవర్నర్‌కు నివేదించిన ఎమ్మెల్సీ మల్లన్న



**తరంగాలు హైదరాబాద్,**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ బీసీ సంఘాలతో కలిసి గవర్నర్ ను కలిశారు.జీవో 29పై ఫిర్యాదు చేశారు. ఈ జీవో వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. జీవో 29 ప్రకారం పరీక్షలు నిర్వహించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ పరీక్షలు ముందుకు వెళ్లేవి కాదని స్పష్టం చేశారు. దీనికి ఖచ్చితంగా అడ్డుకట్ట పడుతుందన్నారు. ఐబిసి రిజర్వేషన్లు అక్రమం అని.. గవర్నర్‌కు నివేదించామని మా నాయకడు రాహుల్ గాంధీ కులాలవారీగా జనాభాను బట్టి అవకాశాలు కల్పిస్తామని ఇప్పటికే ప్రకటించారన్నారు. ఖచ్చితంగా బీసీల రిజర్వేషన్లు, బీసీల హక్కులను కాలరాయడానికి ఎవరు ప్రయత్నించినా అది మా పార్టీ అయినా సరే వదిలి పెట్టబోమని ఆయన హెచ్చరించారు.తీన్మార్ మల్లన్న ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఆయన ఎప్పుడూ పార్టీ పాలసీని పట్టించుకోవడం లేదు. తన సొంత అభిప్రాయాల మేరకే రాజకీయం చేస్తున్నారు.తాజాగా జీవో 29 విషయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అంతా ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తోంది. ఈ జీవో వల్ల ఎవరికీ అన్యాయం జరగదని పైగా.. బడుగు, బలహీన వర్గాలకే మేలు అని వాదిస్తున్నారు. కానీ తీన్మార్ మల్లన్న మాత్రం .. ఈ జీవో వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని.. ఓ వర్గం వారికి ఉద్యోగాలు కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపిస్తున్నారని ఆరోపిస్తూ సొంత పార్టీ పై బీసీ సంఘాలతో కలిసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది.

# పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగంగా పూర్తి చేయండి



**తరంగాలు పట్నా,**
బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ పాల్గొన్న ఓ కార్యక్రమంలో నాటకీయ సన్నివేశం చోటుచేసుకుంది. రాష్ట్రంలో పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగంగా పూర్తి చేయాలంటూ డీజీపీ అలోక్‌రాజ్‌ను సీఎం చేతులు జోడించి అభ్యర్థించడంతో అంతా షాక్ అయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కొత్తగా ఎంపికైన 1,239 మంది పోలీస్ అధికారులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో ఈ ఘటన జరిగింది.ఈ సందర్భంగా సీఎం నీతీశ్ ప్రసంగిస్తూ మధ్యలో ఆగి డీజీపీ వైపు చూస్తూ.. 'త్వరగా రిక్రూట్‌మెంట్ జరిగేలా చూస్తారా?' అని చేతులు జోడించి అడిగారు. దీంతో షాకైన డీజీపీ.. ఆయనకు సెల్యూట్ చేశారు. మైక్ వద్దకు వెళ్లి మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలు అమలు చేసేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారన్నారు. త్వరితగతిన రిక్రూట్‌మెంట్ పూర్తి చేసి.. పటిష్టమైన శిక్షణ అందిస్తామన్నారు. దీంతో సీఎం ఆయనకు థాంక్స్ చెప్పారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ బిహార్‌లో శాంతి భద్రతలపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పిస్తున్న తరుణంలో సీఎం ఈ విధంగా వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

# వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలవాలి





టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు

ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను అభినందించిన నిమ్మాని

**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**
వరంగల్ జిల్లాలోనే వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )ఆదర్శంగా నిలవాలని టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం హన్మకొండలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావును వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శేఖర్ రావు మిఠాయిలు తినిపించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ వృత్తి పట్ల నిబద్ధత చాటుకున్నారని,జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా పని చేసి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్,ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం,ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్,కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్,ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు,కత్తి వేణు కుమార్,సమ్మెట రాజు,సట్ల అనిల్,ఆభర్ల రాజ కొమురయ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను అభినందించిన...

టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు



**తరంగాలు ప్రతినిధి /హన్మకొండ**
నూతనంగా ఎన్నికైన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కమిటీ సభ్యులను టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు అభినందించారు. సోమవారం హన్మకొండలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లోని ప్రధాన కార్యాలయంలో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావును వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తి పట్ల నిబద్ధత చాటుకుంటూ నిజమైన వార్తలను ప్రచురిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విదంగా ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విదంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రజలను చైతన్యం చేసే విదంగా కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులు అందరు ఐకమత్యంతో కలసి నూతనంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్,ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం,ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్,కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్,ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు,కత్తి వేణు కుమార్,సమ్మెట రాజు,సట్ల అనిల్,ఆభర్ల రాజ కొమురయ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించవద్దు

-ఖలిస్తాన్ ఉగ్రవాది పన్నూ హెచ్చరికలు




**తరంగాలు న్యూఢిల్లీ,**
దేశంలో గత కొన్ని రోజులుగా విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల వేళ ఖలిస్థానీ వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ 'ఎయిర్ ఇండియా'కు హెచ్చరికలు చేయడం తీవ్ర కలకలం రేపింది. నవంబరు 1 నుంచి 19వ తేదీల మధ్యలో ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించొద్దని అతడు వార్నింగ్ ఇవ్వడం గమనార్హం. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లు జరిగి 40 ఏళ్లు కావొస్తున్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని పన్నూ అన్నాడు. అందులో ఆయా తేదీల్లో ఆ సంస్థ విమానాల్లో ప్రయాణించొద్దంటూ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నాడు. కాగా.. పన్నూ ఇలాంటి హెచ్చరికలు చేయడం ఇది తొలిసారి కాదు. గత నవంబరులోనూ ఇలాంటి వీడియో విడుదల చేశాడు. నవంబరు 19న దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆ రోజు మూతపడుతుందని, దాని పేరు కూడా మార్చేస్తామని గతేడాది అతడు ఓ వీడియోలో హెచ్చరించాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను 2007లో స్థాపించగా.. వ్యవస్థాపకుల్లో గురుపత్వంత్ సింగ్ పన్నూ కూడా ఒకడు. ఈ సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. ప్రస్తుతం అతడు అమెరికాలో ఉన్నట్లు సమాచారం. పన్నూకు అగ్రరాజ్యంతో పాటు కెనడా పౌరసత్వం కూడా ఉంది.

# తిరుమలలో 31న దీపావళి ఆస్థానం

-ఏర్పాట్లు చేస్తున్న టిటిడి అధికారులు



**తరంగాలు తిరుమల,**
తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 31 న దీపావళి ఆస్థానం జరగనుంది. ఏటా దదీపావళి ఆస్థానం నిర్వహించడం పరిపాటి. దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం నిర్వహించనుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటు చేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది.
ఇక, దీపావళి రోజున సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. దీపావళి ఆస్థానం కారణంగా టిటిడి ఆర్జిత సేవలను రద్దు చేసింది. అక్టోబరు 31న తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను అర్చకులు ఏకాంతంగా నిర్వహిస్తారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83461

# పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం

(మొదటి తరువాయి)

ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగిస్తూ.. అమరులైన పోలీస్ అధికారులందరికీ ప్రభుత్వం తరపున ఘన నివాళులర్పించారు. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.'పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవ ద్దని కోరుతున్నానని అన్నారు. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదని అన్నారు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తీవ్రవాదులు,

మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేమని కొనియాడారు. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదని.. బాధ్యతాయుతంగా భావించి పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు.

# బండి, రేవంత్ ఇద్దరూ దోస్తులే

(మొదటి తరువాయి)

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు. కసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 63 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నాలు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్-1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు. ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు. జీవో 46కు సంబంధించిన పిల్లల కోసం కూడా సుప్రీంకోర్టులో కొట్లాడుతాం. గ్రూప్-4లో బ్యాక్ లాగ్ పోస్టులు కానివ్వొద్దని కోరుతున్నారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు రహస్య మిత్రులని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ కుర్చీ పోతుంటే బండి సంజయ్‌కు అంత బాధ ఎందుకని ప్రశ్నించారు. బండి సంజయ్ కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలవి రహస్య ఒప్పందాలని.. ఖచ్చితంగా బయటకు వస్తాయని కేటీఆర్ అన్నారు.

## మూసీపై పూటకోమాట

(మొదటి తరువాయి)

ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మూసీ పరివాహక అభివృద్ధి కోసం ఐదేండ్లలో రూ.లక్షన్నర కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు జులై 20న సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. అదే సీఎం సెప్టెంబరు ఆరున విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ ద రోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ' విజన్ డాక్యుమెంట్‌లో 18 బిలియన్ డాలర్ల (లక్షన్నర కోట్లు)తో మూసీ రివర్ ఫ్రంట్‌ను రీడెవలప్‌మెంట్ చేయబోతున్నామంటూ ప్రకటించారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అదే రేవంత్ 'లక్షన్నర కోట్లు' అని ఎవరన్నారంటూ ఆవేశంతో ఊగిపోయారని విమర్శించారు. ఈ రకంగా పూటకో తీరుగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రిని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని ఎద్దేవా విమర్శించారు

## విమానయాన భద్రతలో ప్రభుత్వం రాజీపడదు

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం బూటకమని తేలిందన్నారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రొటోకాల్ ఉందని.. దానినే తమ శాఖ, విమానయాన సంస్థలు అనుసరిస్తోందని వివరించారు. ఇలాంటి బెదిరింపులు వచ్చిన సమయంలో పరిస్థితి చాలా సున్నితంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విధివిధానాలను మనం అనుసరించాలని ఆయన వ్యాఖ్యానించారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు. విమానంలో బోర్డింగ్ అయ్యాక బెదిరింపులకు పాల్పడేవారికి ఇటువంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయి. కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటూ బెదిరింపులకు పాల్పడేవారికి కూడా వీటిని వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిలో ఉగ్రకోణంపై స్పందించేందుకు కేంద్ర మంత్రి నిరాకరించారు. అక్టోబర్ 14 నుంచి పలు విమానాలకు దాదాపు 100 బెదిరింపులు వచ్చాయి. ఈ అంశంపై పలు వర్గాలతో సమావేశాలు నిర్వహించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతా నిబంధనల సవరణ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించే అంశంపై వివిధ శాఖలతో కూడా చర్చిస్తున్నట్లు వివరించారు. 'గత వారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించాము. ప్రతి దానిని ప్రత్యేకంగా విశ్లేషించి వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకొన్నాం. అవి తప్పుడు బెదిరింపులైనా.. భద్రత, సురక్షిత విషయంలో రాజీ పడటంలేదు. ప్రయాణికుల ప్రాణాలే మాకు ముఖ్యం. అదే సమయంలో ఒక్క విమానాన్నైనా దారి మళ్లించాలనో, జాప్యం చేయాలనో మేము అనుకోవడం లేదు. హోంశాఖ, ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతం చేస్తున్నాం. రానున్న రోజుల్లో మెరుగైన పరిస్థితిని చూస్తాం' అని కేంద్ర మంత్రి చెప్పారు.

## గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

(మొదటి తరువాయి)

నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అనివార్య కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది.

## ప్రపంచానికి ఆశాకిరణంగా భారత్

(మొదటి తరువాయి)

ప్రపంచానికి భారత్ ఆశాకిరణంలా కనిపిస్తోందన్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అభివర్ణించారు. 'మా ప్రభుత్వం ఇప్పటికే 125 రోజులు పూర్తి చేసుకొంది. ఈ కాలంలో మా ప్రభుత్వ అనుభవాన్ని మీతో పంచుకుంటాను. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. నేను కేవలం 125 రోజుల్లో జరిగిందే చెబుతున్నాను. ఈ కాలంలో భారత్‌లో ప్రపంచం మూడు విషయాలు చర్చించడానికి వచ్చింది. టెలికామ్-డిజిటల్ ఫ్యూచర్‌పై అంతర్జాతీయ అసెంబ్లీ జరిగింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ నిర్వహించారు. గ్లోబల్ సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌పై సదస్సు జరిగింది. ఇవి భారత్ దిశ.. ప్రపంచం ఆశను తెలియజేస్తున్నాయి. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన సదస్సులో పాల్గొనడానికి వచ్చిన విదేశీ అతిథులను కలుసుకొన్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో యూకే మాజీ ప్రధాని డేవిడ్ కామరూన్, భూటాన్ ప్రధాని దాసో త్సేరింగ్ టోబ్గే, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిత్తల్ తదితరులు పాల్గొననున్నారు.

## సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

(మొదటి తరువాయి)

ఎకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్ధతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగరపాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మాపో ప్లాంట్ పనితీరును అధ్యయనం చేసేందుకు తెలంగాణ మంత్రుల బృందం వెళ్లింది. హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రజల భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూసీ నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సియోల్‌లో చెయోంగ్ గయ్ చియోన్ నదిని ఆయన పరిశీలించారు.

## ప్రశాంతంతగా తొలిరోజు గ్రూప్-1 పరీక్షలు

(మొదటి తరువాయి)

సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు మెయిన్స్ పరీక్షలు మొదలయ్యాయి. ఈ నెల 27 వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. పలు చోట్ల పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పోలీసులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పలుచోట్ల అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో వారిని సిబ్బంది పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా గేట్లు తాళం వేయడంతో అక్కడే ఉన్న సిబ్బందిని అభ్యర్థులు చాలాసేపు వేడుకున్నారు. గేటు పట్టుకుని రోదిస్తూ దయచేసి పంపించాలని వేడుకున్నారు. కానీ నిబంధనల ప్రకారం అనుమతించేది లేదని సిబ్బంది చెప్పారు. దీంతో చాలామంది వెనుతిరిగారు. సికింద్రాబాద్‌లోని పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన మాథ్యూస్ అనే అభ్యర్థిని పోలీసులు అనుమతించలేదు. దీంతో గోడ దూకి పరీక్ష కేంద్రం వైపు పరుగులుపెట్టాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని బేగంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దుండిగల్‌లో ఓ అభ్యర్థిని పొరపాటున తన పరీక్షా కేంద్రానికి కాకుండా వేరే పరీక్షా కేంద్రానికి వెళ్లింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు సిబ్బంది విషయం తెలుసుకుని ఆమెకు సాయం చేశాడు. వెంటనే ఆమెను తన బైక్‌పై ఎక్కించుకుని సకాలంలో సరైన పరీక్షా కేంద్రం వద్ద దింపాడు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన పిటిషన్లు సుప్రీంకోర్టులో విచారణకు ఉండటంతో పరీక్ష వాయిదా పడుతుందేమోనని అనుకున్నారు.నవంబర్ 20లోగా విచారణ పూర్తి చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న నేపథ్యంలో.. ఈ దశలో పరీక్షల వాయిదాపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. దీంతో షెడ్యూల్ ప్రకారం గ్రూప్-1 పరీక్షలు మొదలయ్యాయి. పరీక్ష వాయిదా వేయాలని ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు. ఎగ్జామ్ హాల్, చీఫ్ సూపరింటెండెంట్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించారు. ఇదిలావుంటే పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. 'గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు నా శుభాకాంక్షలు. ఎటువంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయండి. ఈ పరీక్షల్లో మీరు విజయం సాధించి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని సీఎం పేర్కొన్నారు.

## మనదేశంలో ఓ మాదరిగా..
### వారి దేశంలో మరోమాదిరి

(మొదటి తరువాయి)

స్పందించారు. పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరిందని.. అందుకే మన హైకమిషనర్‌తో పాటు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించామని చెప్పారు. ఓ జాతీయ వార్తా ఛానెల్ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆయన.. ఆ దేశంతో సంబంధాలను ప్రస్తుతం అంచనా వేయడం కష్టమేనన్నారు. 'పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరింది. అందుకే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవడాన్ని ఎంచుకున్నాం. దౌత్యవేత్తల సంక్షేమం, భద్రతకు సంబంధించి కెనడాలో ఏం జరుగుతుందనే విషయాలను తెలుసుకోవడం కెనడాకు ఇబ్బంది కరంగా మారినట్లు కనిపిస్తోంది. అదే భారత్‌లో.. కెనడా దౌత్యవేత్తలు మాత్రం మన సైన్యం, పోలీసుల సమాచారాన్ని స్వేచ్ఛగా సేకరించడం, నిర్దేశిత పౌరులను కెనడాలో అడ్డుకునేందుకు మాత్రం ఎటువంటి చర్యలుండవు ' అని కెనడా తీరుపై జైశంకర్ మండిపడ్డారు.

## తిమ్మాపురంలో సైబర్ నేరాలు డ్రగ్స్ పైనా అవగాహన కల్పించిన సిఐ సోలోమన్ రాజు




**తరంగాలు/ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజు గ్రామ ప్రజలతో సిఐ పి సోలోమన్ రాజు మాట్లాడుతూ సైబర్ నేరాలపై మరియు డ్రగ్స్ పైనా అవగాహన కల్పించారు . అపరిచిత వ్యక్తులు గ్రామంలో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు . యువత గ్రామ అభివృద్ధి కోసం పాటు పడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు . సైబర్ నేరాగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీ యొక్క వివరాలు చెప్పొద్దూ అని సూచనలు చేశారు . పోలీస్ సిబ్బందికి గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , మహిళలు , యువత , పోలీస్ సిబ్బంది రంగం శ్రీను, కప్పర హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు .

## మృతురాలు గ్యార ఏలేనా కుటుంబాన్ని పరామర్శించి50 కిలోల బియ్యం అందచేత

**-బయ్యా జ్ఞానేందర్ సహకారంతో**



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య సేవలను అదర్శంగా తీసుకొని బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బయ్యా జ్ఞానేందర్ సహకారంతో అనారోగ్యంతో మరణించిన గ్యార ఏలేనా కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం సోమవారం రోజు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాస్,గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాస రమేష్, ఉపాధ్యక్షులు గ్యార సురేష్, గజ్జెల శేఖర్, బొడ్డు మల్లేష్, చింతకాయల శ్రీను, దంతురి వెంకటేష్, గ్యార సంపత్, గడిపే యాదగిరి, ఆలేటి వెంకటేష్, గంగాధరి ఉపేందర్, బొడ్డు మల్లేష్, గోవింద్, మల్లేష్, యూత్ కాంగ్రెస్, గ్రామశాఖ అధ్యక్షులు భీమగాని సాయిరాం, ఉపాధ్యక్షులు సంగి అనిల్, బొడ్డు శివ, ఆలేటి సాగర్, బీదని కర్ణాకర్, వరప్రసాద్, కుటుంబ సభ్యులు,మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బారసాల వేడుకలో పాల్గొనీ దశదినకర్మలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రేగా





**పినపాక/తరంగాలు** మణుగూరు మండలం శివలింగాపురం లోని బిఆర్ఎస్ పార్టి మహిళా కార్యకర్త రాయపూడి మణి మనవడి బారసాల వేడుకలో పాల్గొని ఉయ్యాలలో వేసి ఆశీర్వదించి మండల పరిధిలోని చిక్కుడుగుంట గ్రామం లో ఉప్పాక సతీష్ S/O నరసింహులు వయసు 35 సం :లు. ప్రమాదవశాత్తు కొద్ది రోజుల క్రితం మరణించగా వారి దశదిన కర్మలకు హాజరై పూలమాలవేసి నివాళులు అర్పించినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.

# పిడిఎస్యు విద్యార్థులు విప్లవ సమాజానికి పునాదులు






**-త్యాగాల చరిత్ర పి.డీ. ఎస్.యూ సంఘానిది.**

**తరంగాలు/నల్గొండ ఆర్సి:** పి.డి.ఎస్.యూ 50 వసంతాల సందర్భంగా నల్లగొండలో పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇందూరు సాగర్ అధ్యక్షతన అర్ధ శతాబ్దోత్సవ సభ అంబెడ్కర్ భవన్ లో సోమవారం జరిగింది.ఈ సభకు ముందుగా డి.ఈ. ఓ ఆఫీస్ నుండి ప్రకాశం బజార్ మీదుగా భారీగా విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం అంబెడ్కర్ భవన్ లో నిర్వహించిన పి.డి.ఎస్.యూ అర్ధ శతాబ్దోత్సవ సభలో పి.డి.ఎస్.యూ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు కె.పర్వతాలు, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ 1974లో చారిత్రాత్మక అవసరంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆవిర్భవించిందన్నారు. కమ్యూనిస్టులు ఆంధ్ర జన సంఘం లేకపోతే ఆంధ్ర మహాసభ లేదన్నారు.వారి ఉద్యమాల్ని పల్లెటూర్లలో ప్రజలను చైతన్య పరిచారని చెప్పారు.పిడిఎస్యులో ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి విద్యార్థి విప్లవాలకు అరుణ తారగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు.విద్యార్థి అంటే కేవలం విద్యార్థి కాదని సమాజం మొత్తం విద్యార్థితో ముడిపడి ఉంటుందన్నారు. శ్రీ శ్రీ, చరబండ రాజు విప్లవ గేయాలను స్మరించారు. నూతన మానవ పరిణామ క్రమం జరగాలంటే కాగే నెత్తుటితోనే సాధ్యమవుతుందన్నారు. నల్లగొండ జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలానికి పురుడు పోసిందన్నారు. పి.డి.ఎస్.యూ మాజీ పూర్వ విద్యార్థి నాయకులు గూడూరు జానకి రాం రెడ్డి,చింతమల్ల గురూజీ,జ్వాల వెంకటేశ్వర్లు, వైద్యులు సత్యనారాయణ ,పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, మాట్లాడుతూ తెలంగాణ సాయుధ గెరిల్లా రైతాంగ పోరాట స్ఫూర్తితో,నక్సల్బరి, శ్రీకాకుళం,గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో 1972 లో ఉస్మానియా యూనివర్సిటీ లో విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి నేతృత్వంలో పిడిఎస్ పురుడుపోసుకొని 74లో జె.సి.ఎస్ ప్రసాద్ నాయకత్వం లో పిడిఎస్యూ గా ఆవిర్భవించి నేటికి 50 వసంతాలు పూర్తి చేసుంటున్న పిడిఎస్యూ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు విద్యార్థి సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సామ్రాజ్యవాద,బడా పెట్టుబడిదారీ,అగ్రకుల బ్రాహ్మణ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు.అర్ధవలస,అర్ధ భూస్వామ్య వ్యవస్థ స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవ వ్యవస్థ నిర్మాణం కోసం బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాలను నడిపిందని అన్నారు.శాస్త్రియ విద్య సాధనే లక్ష్యం గా విద్యార్థులను కూడా గట్టిందని అన్నారు.దోపిడీ,పీడన అసమానతలు, కులం, మతం లేని సమాజంకై ఉద్యమించిందని అన్నారు. అభివృద్ధి ముసుగులో దోపిడీ పాలకవర్గాలు సాగించిన విధ్వంసకర విధానాలను పిడిఎస్యూ ఎడగట్టిందని ఈ క్రమంలోనే అనేక మంది జార్జిరెడ్డి, జే.సీ.ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి,మారోజు వీరన్న, చేరాలు,వరహాలు, కోలా శంకర్ లాంటి ఎందరో మెరికల్లాంటి విద్యార్థి యువ రత్నాలను కోల్పోయిందన్నారు. ఎన్ని నిర్బంధాలు, దాడులు ,రాజ్యహింస పెరిగినప్పటికి అడుగడుగునా రక్త మడుగు,పిడిఎస్యూ ముందడుగు అనే నినాదాలతో మరింత ఉద్యమాన్ని పదునెక్కించారన్నారు. దేశంలో కుల,మత అంతరాలు పోవాలని,దోపిడిలేని సమాజం రావాలని పిడిఎస్యూ పోరాడుతున్నదని అందులో భాగంగానే పిడిఎస్యూ సంస్థ కు 50 ఏండ్లు నిండాయని అందులో భాగంగానే అర్ధ శతాబ్ది ఉత్సావాలను సెప్టెంబర్ 15 నుండి 24 వరకు పిడిఎస్యూ పిలుపునిచ్చిందని, అందులో భాగంగా అక్టోబర్ , అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో పెద్దఎత్తున సభలు జరుగుతాయని తెలిపారు. ఈసభలకు పిడిఎస్యూ పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థులు, సానుభూతి పరులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సభలో పి.డి.ఎస్.యూ నాయకులు పుల్లూరు సింహాద్రి,భారత్, రాష్ట్ర నాయకులు చందర్ రావ్.పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శి బి.వి చారి,రాష్ట్ర కోశాధికారి డి.రవి,టిఎస్యు జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి, వెంకట్,గుండు నగేష్, వెంకటేశ్వర్లు,అనిల్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నీళ్ల ఎద్దడి రాకుండా మంచినీళ్ల వసతి కల్పించడమే ప్రజాసేవకుల కర్తవ్యం

**-మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్**



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్ లో మాజీ కౌన్సిలర్ బర్రె కలమ్మ ఇంటి ముందు పురపాలక సంఘం నిధుల నుండి ప్రజలకు నీళ్ల వసతి కల్పించడం కోసం బోరు వేయించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని బోరు మిషన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి బోరు వేయించడం జరిగింది. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన ఊరు మన వార్డు కార్యక్రమంలో భాగంగా 23వ వార్డు పర్యటనకు విచ్చేసినప్పుడు ఇక్కడి ప్రజలు పురపాలక సంఘం బోరు మోటర్ లేకపోవడం వల్ల హైదరాబాద్ మెట్రోపాలిటీ కృష్ణ వాటర్ సప్లై కానప్పుడు నీళ్ల కోసం ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని నీళ్ల సమస్య తీవ్రంగా ఉందని ముఖ్యంగా ఈ ఇరుకైన గల్లీలోకి మున్సిపల్ వాటర్ ట్యాంకర్లు కూడా రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి ఇట్టి సమస్యను తీసుకువెళ్ళగానే వెను వెంటనే ఇందిరానగర్ ప్రజలకు నీళ్ల వసతిని వెంటనే కల్పించాలని ఆదేశించడంతో సోమవారం రోజు పురపాలక సంఘం నిధులనుండి ఇట్టి బోరును వేయించడం జరిగింది. ఇందిరానగర్ అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఈ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం దిశగా చొరవ తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయపాక స్వామి, పరమేష్, బర్రె నరేందర్, సాయి, క్రాంతి, ప్రమోద్, శంకరయ్య, లక్ష్మీనారాయణ, అంబేద్కర్, బాల్ నరసింహ, మధు, శివ, యాదమ్మ, శ్రీలత, హేమలత, ఉష, లక్ష్మి, పద్మ, ఇందిరా, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మైలారి గూడెంలో కాదూరి అచ్చయ్య గృహ ప్రవేశం

**-హాజరైన బిజెపి నాయకులు**



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మైలారిగూడెం గ్రామంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాదూరి అచ్చయ్య సోమవారం రోజు గృహ ప్రవేశం చేసిన సందర్భంగా హాజరైన బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి,బీమిడి తిరుమల్ రెడ్డి, మహిళా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పాడే మోసిన హరీష్ నాయక్





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం పట్టణానికి చెందిన నర్సింగం రాజలింగం ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందగా వారి పార్థివదేహానికి టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలిపిన .అనంతరం నర్సింగం రాజలింగం పాడేమోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.వారితోపాటు కన్నె యాకయ్య బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ నజీర్ అహ్మద్,గొట్టం లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# దిశ సమావేశానికి అధికారులు నివేదికలతో సిద్ధం

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-రేపు జరగనున్న దిశ కమిటీ సమావేశానికి సన్నద్ధతపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నేడు (మంగళవారం) జరగనున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి అధికారులు ఖచ్చితమైన నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో దిశ కమిటీ సమావేశం సన్నద్ధం పై కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు తమ శాఖ కార్యకలాపాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు.గత 5 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు,ఖర్చు పెట్టిన నిధులు,చెల్లింపులకు సంబంధించి నమోదుచేసిన మొత్తం, మిగులు నిధుల వివరాలు చూపాలన్నారు. సంక్షేమం,మౌళిక సదుపాయాల కల్పన, వ్యవసాయం,వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య,వైద్యం తదితర అంశాల వారిగా, కేంద్ర ప్రభుత్వ పథకాల వారిగా నివేదికలు పొందుపర్చాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై, పథకాల మార్గదర్శకాలపై శాఖాధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. శాఖలలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు, లక్ష్యం,సాధించిన ప్రగతి, సమస్యలు ఉంటే వివరాలు సుమర్పించాలన్నారు. కమిటీ అడిగిన ప్రతి ప్రశ్నకు అధికారులు స్పష్టంగా జవాబు ఇవ్వాలన్నారు.తమ తమ శాఖల్లో అమలవుతున్న పథకాలు,రాష్ట్ర పథకాల అమలులో కేంద్ర భాగస్వామ్యం, అమలవుతున్న కార్యక్రమాలను మరింత మెరుగ్గా లబ్ధిదారులకు అందజేయడానికి చేపట్టాల్సిన చర్యలు తెలపాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పథకాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా,డిఆర్డీవో సన్యాసయ్య,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్-చాడ బీటీ రోడ్డుకు శంకుస్థాపన

-చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు/ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో సోమవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మోటకొండూర్-చాడ గ్రామాల మధ్య బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మోటకొండూర్ మండల నాయకులు, చాడ గ్రామ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యంగా చేసుకొని ముందుకి వెళ్తున్నాననీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ కార్యనిర్వాక అధ్యక్ష కార్యదర్శులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు,ఉప సర్పంచుల పోరం మాజీ మండల అధ్యక్షుడు ఎల్మీనేటి జంగారెడ్డి, నాయకులు నవీన్ రెడ్డి, వంగపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానం



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలంలో రంగాపురం గ్రామంలో నాయక్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేయడానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టోర్నమెంట్ మొదటి బహుమతి దాత ముదగిరి సాంబయ్య 20,000 అందివ్వగా,రెండవ బహుమతి దాత అజ్మీర సురేష్ 10,000 గెలుపొందిన వారికి ఇవ్వడం జరిగింది.కాగా ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి కేసముద్రం 11 టీ కైవసం చేసుకోగా,రెండో బహుమతి రంగాపురం నాయక్ టీం కు దక్కింది.ఈ కార్యక్రమంలో మిట్ట గడుపుల యాకుబ్,కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్, వీరేష్,కుమారస్వామి,కాముని కుమారస్వామి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మాలు,భూక్య తరుణ్,ధరావత్ వీరన్న,గొల్లపల్లి నరేష్,ధరావత్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఆర్ అసైన్మెంట్ ను మార్చాలి

-సిపిఎం డిమాండ్



ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూనిర్వాసితులకు బహిరంగ మార్కెట్ విలువను ఆధారంగా మూడు రెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న భూనిర్వాసితుల సంఘం నాయకులు వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక చౌటుప్పల్ ఆర్డీవో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మద్దతు తెలియజేసి మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో ప్రభుత్వం 40 కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మాణం చేపడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వలిగొండ,చౌటుప్పల్,భువనగిరి ప్రాంతాల్లో 28 కిలోమీటర్లకు పరిమితం చేయడం కార్పొరేట్ దివిస్ యాజమాన్యానికి తలోగ్గడమేనని అన్నారు ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు ఇతర ప్రాంతాల్లో భూములను కొనివ్వాలని బహిరంగ మార్కెట్ విలువను ఆధారం చేసుకొని రైతులకు మూడు రెట్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని భూ నిర్వాసితులకు అండగా ఉంటామని చెప్పి నేడు రైతుల గోస పడుతున్న జిల్లా మంత్రి ఎమ్మెల్యేలు ప్రభుత్వం పై ఎందుకు ఒత్తిడి తేవడంలోదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.భూ నిర్వాసితులకు అండగా ఉంటారా కార్పొరేట్ అధిపతులకు అండగా వైపు చూస్తారా తేల్చుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నియోజకవర్గ నాయకులు దబ్బటి రాములు,నాగేల్లి దశరథ,సిపిఎం మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు,మండల నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, గూడూరు నర్సింహా రెడ్డి,మాజీ ఎంపిటిసి గూడూరు లక్ష్మమ్మ, గాజుల ధనలక్ష్మి,జక్కుల మత్స్యగిరి, సోలిపురంమల్లారెడ్డి, బోగులు సుదర్శన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి రామకృష్ణారెడ్డి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆర్.ఎన్.ఆర్ 15048 వరి ఉత్పత్తి, మార్కెటింగ్ సేకరణపై ఎఫ్.పి.ఓల సమీక్ష సమావేశం



**తరంగాలు/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ వి హొటల్ కాన్ఫరెన్స్ హాల్లో బైబ్యాక్ కంపెనీ దక్కన్ ముద్రా వారి సహకారంతో జీకాట్, పీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆర్.ఎన్.ఆర్ 15048 వరి ఉత్పత్తి మరియు మార్కెటింగ్ సేకరణపై ఎఫ్.పి.ఓల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో స్థానిక ఎఫ్పిఓలు అజీవ,నేలతల్లి, ఆదర్శ ఎనబావి, దేవరుప్పుల, ఈరవెన్ను, పోచన్నపేట, హసన్పర్తి, జగదేవ్పూర్, మందపూర్,ఆలేరు ఎఫ్పిఓ, భువనగిరి ఎఫ్పిఓల డైరెక్టర్స్ పాల్గొని రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సభ్యులు లేదా ఖరీఫ్ సీజన్లో 300 ఎకరాల్లో రైతులు పండించిన ఆర్.ఎన్.ఆర్ 15048 రకం వరి పంటకు ఊస తీరిగే రోగం (స్టెంబోరర్) వచ్చింది. కావున యూనివర్సిటీ సైంటిస్ట్ పిలిచి ప్రాబ్లం తెలుసుకోని రబీ సీజన్ లో రాకుండా జాగ్రత్తలు తీసుకోని పంటలను రక్షించాలి. వరి ధాన్యం సాగు గురించి క్లుప్తంగా సమావేశంలో చర్చించారు. జీకాట్ సంస్థ డైరెక్టర్ వి.కే రాజు మాట్లాడుతూ మార్కెట్ క్రెడిట్ లింకేజ్ ద్వారా తనంతట తాను ఎదగెందుకు రానున్న రోజుల్లో డెవలప్మెంట్ కావడానికి దోహదం పడుతుంది. దక్కన్ ముద్రా కంపెనీ కాకుండా ఇతర కంపెనీలతో వ్యాపారం ఒప్పందాలు చేసుకుంటుంది అని తెలిపారు.గిరి బాబు మాట్లాడుతూ ప్రభుత్వా బోనస్ తో కలిపి 200 రూపాయాలు కలిపి 3000 వేల రూపాయలు దక్కన్ ముద్రా కంపెనీ నుండి అందించడం జరుగుతుంది. రైతులు పండించిన ఇట్టి ఆర్ ఎన్ ఆర్ వరి ధాన్యాన్ని మనమే కొనుగోలు చేసి సీడ్ ప్రొడక్షన్ ద్వారా మళ్లీ రైతులకు మార్కెటింగ్ చేయాలి అనే విషయాలని ఎఫ్పిఓ డైరెక్టర్లకు సీఈఓలకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పీస్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.నిమ్మయ్య,జీకాట్ సంస్థ డైరెక్టర్ వి.కె రాజు,దక్కన్ ముద్రా కంపెనీ డైరెక్టర్,దక్కన్ ముద్రా కంపెనీ మరియు ఎఫ్.పి.ఓల కోఆర్డినేటర్ గిరిబాబు, న్యాస్థా గ్రామోజ్వల సోల్యుషన్ సీఇఓ భార్గవి,దక్కన్ ముద్రా కంపెనీ అగ్రనమిస్టు జె వికాస్,ఎఫ్.పి.ఓల డైరెక్టర్లు, సిఇఓలు,సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని అంతేకాకుండా ధాన్యం ఏ గ్రేడ్ వచ్చే విధంగా చూసుకోవాలని రైతులకు తెలిపారు రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేశారని రాబోయే రోజుల్లో రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి భీమా నాయక్ గరిసెరవి కొండూరు భాస్కర్ ఐటిపాముల రవీంద్ర బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న బత్తిని నగేష్ గౌడ్ కొండూరు సాయి ఆదిమూలం సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలి

-తెలంగాణ రాష్ట్ర ఐకోపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అన్నాదేవి



**తరంగాలు/ నల్లబెల్లి:** అర్హత కలిగిన ప్రతి ఒక్క ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తప్పకుండా తమ పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐకోపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అన్నాదేవి అన్నారు.సోమవారం మండలంలోని నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో ఓటర్ల నమోదు,ప్రచార కార్యక్రమ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్,నల్గొండ,ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఐకోపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అన్నాదేవి పిలుపునిచ్చారు.నవంబర్ 6 వరకు కొత్తగా ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని, అదే నెల 23న జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితా పై అభ్యంతరాల ప్రక్రియ డిసెంబర్ 9 వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రవూఫ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కత్తి కుమారస్వామి, ఎడవెల్లి రాజిరెడ్డి, మండల సభ్యులు సంతోష్ కుమార్, బుచ్చన్న శోభ, జ్యోతి, కొమురయ్య, హాము,పద్మజ,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఐ నిరంతర పోరాటాలు.

-స రెడ్డి పుల్లారెడ్డి
(సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి)



**పినపాక/తరంగాలు**
పేద ప్రజలకు అండగా వారి సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎప్పుడు శ్రమిస్తుందని కార్మిక కర్షక పేద ప్రజల సంక్షేమం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం శివలింగాపురంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశం సాధన బోయిన వెంకటేశ్వరరావు (ఎస్వీ నాయుడు) అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి హాజరై మాట్లాడుతూ.... డిసెంబర్ 26న సిపిఐ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 26 న శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని దీనికి గ్రామ గ్రామాన శాక మహాసభలు నిర్వహించుకుని, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ,దీనికోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మండల కోశాధికారి కొత్తపల్లి సీతారాములు ,సీనియర్ నాయకులు పులి కృష్ణ, కొత్తపల్లి మురళి, నరసింహారావు ,రాయలింగు తదితరులు హాజరు కాగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా: సాధన బోయిన వెంకటేశ్వరరావు (. ఎస్ వి నాయుడు). సహాయ కార్యదర్శిగా ఏ ప్రవీణ్, బి సంపత్, కోశాధికారిగా ఎస్ రమేష్ మహిళా కమిటీ కార్యదర్శిగా జి సునీత అధ్యక్షురాలుగా ఎస్ రమ్య ఉపాధ్యక్షురాలుగా బి .భారతమ్మ సహాయ కార్యదర్శిగా కే పుష్పకోశాధికారిగా వి .పార్వతి మరియు కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఖిలానగర్ చెందిన తోటకూరి చంద్రయ్య ఆకస్మికంగా మృతి చెందారు ఖిలానగర్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో 22,900/ వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె లింగయ్య (పెద్దకుర్మ) బత్తిని దేవేందర్ దయ్యాలా వినోద్,ఎమ్మె కుమార్,ఎమ్మె శేఖర్, కొడె కృష్ణ,ఎడవల్లి అనిల్, ఎమ్మె వెంకటేష్,ఎమ్మె నవీన్,పబ్బు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు తీయొద్దు

-ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్షులు
మామిడి వెంకట్ రెడ్డి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో ఏర్పాటు చేయబోయే ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా 23 న జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు మండల ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పరిశ్రమకు వ్యతిరేకంగా నినదించాలని అఖిలభారత న్యాయవాదుల సంఘం ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి కోరారు. రామన్నపేటలో స్థానిక వర్కర్స్ వర్తక సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనిమాట్లాడుతూ ఇప్పటికే మూసి విష జలాలతో ఇబ్బంది పడుతున్న రామన్నపేట పరిసర గ్రామాలు ఇప్పుడు కాలుష్య భరితమైన సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయడం మూలంగా తీవ్రమైన శ్వాస కోసం వ్యాధులు ప్రాణాంతక రోగాలు సోకే ప్రమాదం ఉంది గతంలో మాదిరిగా ఐక్యంగా ఉద్యమించి సిమెంట్ పరిశ్రమలు పారద్రోలాలని ప్రజలను కోరారు. ఇప్పుడు పోరాడకపోతే భవిష్యత్తు తరాలకు రోగాలనే బహుమానంగా ఇచ్చిన వారం అవుతామని దగ్గరలోనే సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కూడా నిర్మాణం జరిగే తర్ణంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తే కోర్టు వాతావరణం కూడా దెబ్బతింటుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ మండల కో కన్వీనర్ మాజీ ఎంపీటీసీ ఎండి రెహాన్,వర్తక సంఘం నాయకులు బాబు,కందుల హనుమంతు, కామిసెట్టి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో స్టేషన్ ఉన్నత పాఠశాల కల్వల ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్ కేజీబీవీలను సందర్శించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ఓట్లు నమోదు చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి పాల్గొని గత ఆరు సంవత్సరాల నుంచిని ఎమ్మెల్సీగా గెలిచిన వ్యక్తి ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేయడం జరిగింది. గతంలో ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా శ్రీపాల్ రెడ్డి గారి పేరు తెలుపుతూ టిఆర్ఎస్ ప్రభుత్వము పి ర్ సి ప్రకటిస్తూ అనేక జీవోలు ఇవ్వడం జరిగినది. శ్రీ పింగిలి శ్రీ పాల్ రెడ్డిగారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల శ్రీధర్ బీరం జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈనెల 29 నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా
# మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు
-మందకృష్ణ మాదిగ రాక
-ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ
-ఎంఎస్పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ
-ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**
ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఎంఎస్పి, ఎమ్మార్పియాస్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక యాదాద్రి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్పి జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియాస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగలు హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు. ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది. సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు అయితదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం అయితదని మాదిగలు ఎంతో సంతోషించారు అన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు . విద్యా శాఖ తన పరిధిలోనే ఉన్నది. ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదు. ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువా? మల్లిఖార్జున్ ఖర్గే , కొప్పుల రాజును చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడు .రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడు. మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 29 న ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల ధర్మ యుద్ధం సదస్సును మాదిగ మాదిగ ఉప, ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్పి జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ,యం యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరు హరీష్ మాదిగ, ఎమ్మార్పియాస్ పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మినారాయణ మాదిగ, ఎమ్మార్పియాస్ నాయకులు వంకరి శ్రీకాంత్ మాదిగ,బొల్లారం రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధికి పూర్తి సహకారమందిస్తా

-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
-స్టేషన్ ప్రాంగణమంతా కలియతిరిగి నూతన నిర్మాణ పనుల పరిశీలన
-అదనపు పార్కింగ్ స్థలం కోసం కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ
-క్యాంటీన్ ఏర్పాటుకు అభయం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తానని, కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం రైల్వే స్టేషన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి,ఎస్క లేటర్,ఎలివేటర్, ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని పరిశీలించారు. రెండు ప్లాట్ ఫాంలపై కలియతిరిగి వసతులు పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలు, లోటుపాట్లపై ఆరా తీశారు. పనులు నాణ్యతగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కొత్తగా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రయాణికుల, అధికారుల వాహనాల పార్కింగ్ సమస్య తెలుసుకున్న ఎంపీ స్పందిస్తూ.. స్టేషన్ సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించేలా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు. అలాగే ప్రయాణికుల ప్రయివేట్ పార్కింగ్ కేంద్రాన్ని సందర్శించి.. టోకెన్ ధరలు తెలుసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధిక రుసుమును తగ్గించేలా రైల్వే జీఎంతో మాట్లాడుతానని తెలిపారు. స్టూడెంట్స్.. ఫెసిలిటీస్ కైసే హై రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫాం పై..పదుల సంఖ్యలో లగేజీల్తో ఎదురుచూస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పలకరించారు. తాము పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి వచ్చినట్లు వారంతా తెలిపారు. కైసే హెూ.. అచ్చే హెూ. యహాపర్ సహులతే కైసే హై( ఇక్కడ సౌకర్యాలు బావున్నాయా) అంటూ..ఆరా తీశారు. మానవత్వం చాటుకున్న ఎంపీ. ఖమ్మం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫాం పై ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించి వస్తుండగా అప్పటికే ప్రమాద వశాత్తు పట్టాలాపై పడిపోయిన మహిళా ప్రయాణికురాలిని ప్లాట్ ఫాం పైకి చేర్చగా..ఎంపీ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జనగాం జిల్లా నవాబ్ పేటకు చెందిన నాగమణి అనే ఈమెకు ప్రాథమిక చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ తో ఫోన్లో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,మైనార్టీ నాయకులు ఎండి.ముస్తఫా, నాయకులు మిక్కిలినేని నరేందర్, అనంత రెడ్డి,ఉమ్మినేని కృష్ణ,పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా..

**-రాపోలు వెంకటేశ్వర్లు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
హైదరాబాద్, 21 అక్టోబర్ 2024 – తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ క్రమంలో, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజక వర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకటేశ్వర్లును రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా, అలాగే సభ్యత్వాల నమోదు ఇన్చార్జిగా నియమిస్తూ ప్రకటించారు. ఈ నియామకం ఇన్నాళ్లకే అందుబాటులోకి వస్తుంది. మీ నేతృత్వంలో, సభ్యత్వ నమోదు కార్యక్రమం మరింత ఉత్సాహంగా నిర్వహించాలని కోరుతున్నాను. సభ్యత్వం లేని సభ్యుడు ఉండకుండా చూసేందుకు మీరు కృషి చేయాలని ఆశిస్తున్నాను, అని తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ అభినందనలు తెలుపుతూ తెలిపారు. ఈ మేరకు, కొత్త నియామకం లో భాగంగా, రాపోలు వెంకటేశ్వర్లు అధ్యక్షత్వంలో చేనేత ఐక్య వేదిక బలోపేతానికి విశేష కృషి జరగాలని భావిస్తున్నారు.

# విద్యా రంగ సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం...

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్**

**తరంగాలు/ పరకాల**
సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో తెలంగాణ రాష్ట్రంలో 8000 కోట్లకుపై పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 నుండి ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు డైమండ్స్ మెంట్లు విడుదల కాక ప్రింటింగ్ లో ఉండడంతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుంటున్నటువంటి విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తమ కోర్సులు పూర్తి చేసుకున్న తర్వాత సర్టిఫికెట్లు తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, మండల నాయకుడు హేమంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి సాయి తేజ, వరుణ్, వినయ్, అరుణ్, శాంతి కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.


# జనసేన పార్టీలో భారీ చేరికలు

**-పెనుగంచిప్రోలు మాజీ యంపిపి గూడపాటి శ్రీనివాసరావు**



**తరంగాలు/ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :**
జగ్గయ్యపేట నియోజకవర్గం జనసేన అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన మాజీ యంపిపి గూడపాటి శ్రీనివాసరావు జగ్గయ్యపేట మండలం పోచంపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి బుతుకూరి శ్రీనివాస రెడ్డి (మల్లేశ్వర రెడ్డి) ,ముక్త్యాల గ్రామ మాజీ ఎంపిటిసి సయ్యద్ షాబుద్దీన్ వారితో పాటుగా ముక్త్యాల గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి జగ్గయ్యపేట నియోజకవర్గంలో గ్రామ స్థాయిలో జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లి,బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట జనసేన నాయకులు షేక్ సత్తార్,కోట గోపి చంద్,మీసాల వాసు,తదితరులు పాల్గొన్నారు.

## బోండా ఉమామహేశ్వరరావు ని కలిసిన జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని



**తరంగాలు/ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో**
జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు,మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ని, విజయవాడ తెలుగుదేశం ముఖ్య నాయకులు బొప్పన భవ కుమార్ తో కలిసారు. కూటమిలో భాగంగా విజయవాడ నగర రాజకీయాల గురించి చర్చించారు. అనంతరం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు జిల్లా జనసేన అధ్యక్షులుగా నియమితులైనందుకు సామినేని ఉదయభాను కి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**-గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
పోలీసు అమరవీరుల త్యాగాలు భావితరాలు ఎప్పటికీ స్మరించుకోవాలని గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ విద్యార్థినీ విద్యార్థుల కు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ట్రైబల్ వేల్ఫేర్ గురుకుల పాఠశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎస్సై మురళీధర్ రాజ్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ బాధ్యతాయుతంగా సమాజంలో జీవించాలని అన్నారు. అనంతరం ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు డయల్ 100 సైబర్ నేరాలు, 1098, 1930, షీటీమ్స్ వంటి సేవలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంత మంచి కార్యక్రమాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కేసముద్రం మండల కమిటీ వారు నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయమని, భవిష్యత్ లో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్,గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు లచ్చిరామ్,రవి,ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వాణి,సంధ్య,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సామినేని ఉదయభాను కి శుభాభినందనాలు తెలిపిన తిరువూరు నియోజకవర్గ జనసేన నేత



**తరంగాలు/ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో**
ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ని ఈ రోజు తిరువూరు నియోజకవర్గము తిరువూరు,గంపలగూడెం, ఏ. కొండూరు మండల జనసేన నాయకులు, కార్యకర్తలు తిరువూరు జనసేన పార్టీ సమన్వయ కర్త,జిల్లా కార్యదర్శి మనుబోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలోని వారి స్వగృహము నందు మర్యాదపూర్వకంగా కలిసి జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా నియామితులైనందుకు శుభాభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం నందు జనసేన పార్టీ తిరువూరు,ఏ.కొండూరు మండల అధ్యక్షులు పర్సా పుల్లారావు,లకావతు విజయ్ ,గంపలగూడెం మండలం గాదెగూడెం సర్పంచ్ చెన్న శ్రీనివాసరావు,మండలాల నాయకులు పసుపులేటి సతీష్,కట్టా చలం,గోసు రామకృష్ణ,గూడవల్లి నరసింహారావు,తూము సాయికృష్ణ ,ముదిగొండ్ల సాయికృష్ణ ,వేంపాటి అరుణ్ ,చింతరాల ఇస్సాక్ ,కోయ రామకృష్ణ ,చంద్రాల సత్యనారాయణ ,రామిశెట్టి శ్రీరాం ,రావుల నాగేంద్ర , చంద్రలపాటి కిశోర్ ,ఎస్ కె.రామచంద్ర రావు ,గర్నెపూడి మోహన్ ,కొంగల కృష్ణరావు,రామిశెట్టి వినయ్ తదితరులు పాల్గొని శుభాభినందనలు తెలియజేశారు.

# హైవేల నిర్మాణాలు వేగవంతం చేయండి

**-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
జిల్లా మీదుగా సాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఎన్ హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు ఎంపీని క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి కలిసి.. మ్యాప్ ను చూయించగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆ అధికారులతో మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ -అమరావతి, సూర్యాపేట -జంగారెడ్డి గూడెం జాతీయ రహదారులు,ఖమ్మం -కొరివి హైవేలను కలుపుతూ.. ఖమ్మంలో నిర్మించే రింగ్ రోడ్డు, డీపీఆర్ వివరాలను ఆరా తీశారు. సూర్యాపేట - జంగారెడ్డి గూడెం మార్గంలో ఎక్కడెక్కడ సర్వీస్ పాయింట్లు ఇస్తున్నారని ఎంపీ ప్రశ్నించారు. ప్రస్తుతం నిర్మాణాల పురోగతి ఎలా ఉందో తెలుసుకుని.. పూర్తి వివరాలు తనకు అందజేయాలని కోరారు. దిశ సమావేశంలో కూడా చర్చించి సకాలంలో పూర్తి అయ్యేలా చూస్తానని ఎంపీ ఈ సందర్భంగా అన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఎంబీబీఎస్ విద్యార్థిని దీప్తికి ఆశీస్సులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
క్రమశిక్షణ,దృఢ సంకల్పం,పట్టుదల ఉంటే మనిషి సాధించలేనిదంటూ ఏది ఉండదని ఆచరణలో నిరూపించింది సరస్వతి పుత్రిక దీప్తి. పేద కుటుంబానికి చెందిన దీప్తి కష్టపడి చదివి కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఖమ్మం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో చదువుల తల్లి దీప్తిని శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు,ఆశీస్సులు అందజేశారు. ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డకు చెందిన హమాలీ పని చేసే వెంకటేశ్వర్లు-మంగ దంపతుల కూతురు దీప్తి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతిలో 10/10, ఇంటర్మీడియట్ లో 1000కి 958 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా దీప్తిని ఎంపీ రవిచంద్రతో కలిసి టీఆర్ఎస్ నాయకులు తోట రామారావు తదితర ప్రముఖులు ప్రశంసించారు,శుభాకాంక్షలు తెలియజేశారు.

## పలు అభివృద్ధి పనులకు చెరువులోకి గోదావరి జలాల కొరకువర్టూర్ గ్రామస్తులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందచేత



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను బిటీ రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,వర్టూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోర శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వర్టూరు గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి గోదావరి జలాలను మోటకొండూరు నుండి వర్టూర్, మాటూరు గ్రామాల చెరువులకు తరలించే విధంగా చూడాలని ఇలా చేస్తే మా ఊరు ప్రాంత భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండి రైతులు పండించిన పంటలు ఎండిపోకుండా ఉంటాయని కోరారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా హనుమాన్ గుడి పునర్నిర్మాణం, కొరకు గ్రామ స్థాయిలో చందాలు నిర్వహిస్తున్నాము, అందులో భాగంగా ప్రభుత్వ నిధుల నుండి గుడి నిర్మాణం కొరకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం,వర్టూరు నుండి చాకంపల్లికి బిటీ రోడ్డు నిర్మాణం కొరకు ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ గోడ నిర్మాణం కొరకు ఇతర గ్రామ అభివృద్ధి పనులకు ఆలేరు ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమ్మాని సుబ్రమణ్యం, ఎంపల్ల బుచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మోర శ్రీనివాస్ రెడ్డి, నారి మల్లయ్య, కర్ర సిద్దులు, కడకంచి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**-ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి**



తరంగాలు/ పరకాల
తెలంగాణ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీకి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దళిత బిడ్డలకు ప్రొఫెసర్ యాదగిరి వంటి వారికి మరియు ఇతరులు నియామకమైన వారు దళిత జాతికి చెందినవారు వైస్ ఛాన్సలర్ గా ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో దళిత జాతి కోసం ఎక్కువ ప్రాధాన్యత నిచ్చిన, సందర్భంగా పరకాల బస్టాండ్ కూడలి వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఉమ్మడి పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా, ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నటువంటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ప్రజాసంక్షేమ పథకాలతో మరియు ఎస్సీ సంక్షేమం కోసం మంచి పనులు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దళితులకు ప్రాధాన్యతనిస్తూ, ఇకముందు కూడా ప్రజా పాలనతో ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని, ఈ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే త్వరలో రాబోయే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర సంక్షేమ పథకాలు అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పూరెల్ల సూర్యం, గోవింద సురేష్, ఒంటేరు వరుణ్, మడికొండ సంపత్, ఒంటేరు సుధాకర్, మడికొండ చంగల్, మేకల దేవరాజ్, తిక్క రామకృష్ణ, బొచ్చు రవికుమార్, ఎం.డి యాకూబ్ పాషా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి**

**-చెయ్యకపోతే ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తాం**

**-నామాల ఆజాద్ పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**-పి. డి. యస్. యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు నేటికీ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని పి.డి.యస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అజాద్,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ పి.డి.యస్.యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా వెళ్ళగా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అడ్డుకోగా,వారితో వాగ్వాదం చేసి,ర్యాలీగా ధర్నా చౌక్ వెళ్లి తమ నిరసన కొనసాగించారు.అనంతరం ట్రైనీ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని, అధికారంలోకి వస్తే రాష్ట్ర విద్యారంగాన్ని గాడిలో పెడతానని తెలంగాణ విద్యార్థి లోకానికి హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తూ,విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల వెతలు,గాథలు మాత్రం మారటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు,జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత మూడేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను పరిష్కరిఇస్తామని చెప్పారు. వీటితో పాటు స్కాలర్షిప్ బకాయిలు కూడా విడుదల చేసి విద్యార్థుల విద్య భవిష్యత్తు నాశనం కాకుండా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులందరూ ఎమ్మెల్యేలు, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.జిల్లా నాయకులు వినయ్, చంద్రశేఖర్, నాయకులు పృథ్వి, సందీప్, ప్రసాద్, అనిత, కావ్య, దీప్తి, యశ్వంత్, స్టాలిన్,మాల్సూర్,సాయి,కరుణ,వీణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పేర డ్రామాలకు తెరలేపిన బీఆర్ఎస్

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**



తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:
రైతుల పేర బిఆర్ఎస్ పార్టీ డ్రామాలకు తెరలేపుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 ఏండ్ల పాలనలో రైతులను నిలువునా ముంచిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులు కర్రు కాల్చి వాత పేట్టిన బుద్ధి రావడం లేదని విమర్శించారు.ఆదివారం బిఆఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పేర చేసిన నిరసన కార్యక్రమాలపై సత్యనారాయణ మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రంలో మిగులు బడ్జెట్తో 10 ఏళ్లు బిఆర్ఎస్కు అధికారం ఇస్తే రైతుల కడుపు కోట్టి లక్షల కోట్లు అక్రమ సోమ్ము పోగేసుకున్న నేతలే ఇప్పుడు అధికారం పోయే సరికి నడిరోడ్డున పడి రైతుల పేరు చేప్పుకుని ప్రజా ప్రభుత్వం పై అక్కసు వెళ్లగక్కే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. మిగులు రాష్ట్రంలో 7 లక్షల కోట్ల అప్పు చేసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దశాబ్దాల వెనక్కి నెట్టిందన్నారు. రైతులకు దేశ చరిత్రలో కనివిని ఏరుగని రీతిలో రాష్ట్రవాప్తంగా ఉన్న రైతాంగానికి 2 లక్షల వరకు రైతు ఋణమాఫి చేసిన విషయాన్ని జీర్ణించుకోలేకే విషం కక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రైతుబంధు ఒకటి చేసీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చన సీబ్సీడీలు లేకుండా చేశారన్నారు. అంతే కాకుండా రైతులను కరువు కాటకాల నుండి ఆదుకునే పంటల భీమా,విత్తనాలు పంపిణీ ఆపేసి ఎరువుల ధరలు ఆకాశానికి పెంచేసి రైతుల నడ్డి విరిచిన నీచ చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో లక్షలాది చిన్న సన్నకారు..ఎస్సీ,ఎస్టీ,బీసీ రైతుల భూముల రికార్డులను మాయం చేసి లక్షల కుటుంబాలను రోడ్డున పడేసింది బిఆర్ఎస్ కాదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిజమైన సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్తోనే సాధ్యమని నమ్మి అన్ని వర్గాల ప్రజలు కాంగ్రేస్కు అధికారం కట్టబెట్టారని అన్నారు. రైతుల,మహిళలు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను అనతికాలంలోనే సాధించి చూపిస్తున్న కాంగ్రేస్ను ప్రజలు ఆశిర్వదిస్తూనే ఉన్నారని అన్నారు.

మండల యూత్ కాంగ్రేస్ నాయకులు కుల్ల యాకాంతం మాట్లాడుతూ:-

బడుగు,బలహీన వర్గాల ప్రజలను అక్కు చేర్చుకుని వారికి భూములు పంచి పెట్టి రైతులను రాజు చేసింది కాంగ్రేస్ పార్టీ అనే విషయాన్ని బిఆర్ఎస్ మరిచిపోయిందని అన్నారు.సామాన్య ప్రజలకు ఎప్పుడు తోడు నీడగా ఉండి వారి జీవితాల్లో వెలుగు నింపాలనే లక్ష్యంతో పని చేసే ఏకైక పార్టీ దేశంలో ఒక్క కాంగ్రేస్ మాత్రమేనని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతిపక్షాల నోర్లు మూతపడేలా ఋణమాఫీ చేసి కాంగ్రేస్ను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని కొల్లగొట్టిన కల్వకుంట్ల కుటుంబం చేసిన వినాశనాన్ని ఓ చేత్తో సరి చేస్తూనే మరో వైపు అభివృద్ధి, నిరుద్యోగుల సంక్షేమాన్ని సాధిస్తున్న ప్రజాసేవకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అని కాంగ్రేస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతుబంధు హామీ ఏడాదికి రూ.15 వేల రూపాయలను త్వరలోనే రైతుల ఖాతాల్లో వేసేలా ముందుకు వెళుతుందని అకాంక్షిచారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన ఈ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడం కలే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ పాల్గోన్నారు.

# హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో కార్యకర్తల నిరసన

**-అక్రమంగా నిర్మించిన వైన్ షాప్ తొలగింపు**




తరంగాలు/ఏపి స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :
జగ్గయ్యపేట నగరంలో అత్యంత వ్యాపార కూడలి,నివాసాల స్కూల్స్ జోన్ అయినటువంటి పొట్టి శ్రీరాముల చౌక్ రామ మందిరం పక్కన గవర్నమెంట్ జీవో ని పక్కన పెట్టి నిర్మించిన నూతన లక్కీ వైన్ షాప్ జగ్గయ్యపేటలోని హిందూ చైతన్య వేదిక కార్యకర్తల నిరసనతో వైన్ షాప్ ని నాలుగు రోజుల సమయంలో అక్కడి నుంచి తీసివేయడానికి యాజమాన్యం అంగీకరించింది.దీనిపై అక్కడ వ్యాపారస్తులు, అపార్ట్మెంట్ వాసులు, నగర జనాభా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నాం చిన వెంగళరావు, జగ్గయ్యపేట నగర అధ్యక్షుడు సంక భాస్కర్, నాయకులు నోముల రఘు తదితర ఆధ్వర్యంలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమంలో నిలబడడం జరిగింది.

# ఏపీ హైకోర్టులో నటుడు అల్లు అర్జున్ పిటిషన్



తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో
ఎన్నికల సమయంలో నంద్యాలలో సినీ హీరో అల్లు అర్జున్ పై నమోదైన కేసునుదీఛీ క్వాష్ చేయాలని పిటిషన్ దాఖలు చేశారు అల్లు అర్జున్.విచారణకు స్వీకరించిన ఏపీ హైకోర్టు రేపు విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఎస్సై వెంకట్




ఆమనగల్లు, తరంగాలు
ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభమైంది. క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి మరియు ఎస్సై వెంకట్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. పదిమందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్ ఐ ఆసుపత్రికి తరలించారు. లైన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ పి.ఆర్.ఓ పాషా కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, జిల్లా కోఆర్డినేటర్ కె. రామ్ రెడ్డి, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, బి. యాదయ్య గుప్తా, సంయుక్త కార్యదర్శి ఏ. బాలకృష్ణ, క్లబ్ పి.ఆర్.ఓ పాషా, సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి, ఆసుపత్రి డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర, నాగరాజు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలను మరువలేం



-అమరులకు నివాళులర్పిస్తున్న ఎస్సై వరప్రసాద్, దశరథ్ నాయక్, రాఘవేందర్, నాయకులు

కడ్తాల్ తరంగాలు
శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్, ఎస్సై వరప్రసాద్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు మనస్ఫూర్తిగా నివాళు లర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నరసింహ, శ్రీను, నరేందర్ రెడ్డి, రాథోడ్, తదితరులు పాల్గొన్నారు

## కడ్తాల్ విజయ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలను కేటాయించండి.

**- పాల బిల్లులు సకాలంలో చెల్లించండి రైతులను ఆదుకోండి.**

**-మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



**కడ్తాల్, తరంగాలు**

కడ్తాల్ విజయ పాలశీతలీకరణ కేంద్ర ఆవరణలో రెండు సంవత్సరాల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలను వెంటనే వ్యాపారస్తులకు కేటాయించాలని, రైతులకు పాల బిల్లులు సకాలంలో చెల్లించాలని మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ సోమవారం నాడు తెలంగాణ డైరీ అభివృద్ధి సహకార సమైక్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, 2022 సంవత్సరంలో 46 లక్షల వ్యయంతో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారి సహకారంతో దుకాణ సముదాయం నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటికీ వ్యాపారస్తులకు కేటాయించకపోవడంతో డైరీ సంస్థ నెలవారీ కిరాయి రూపంలో 25 నుండి 30 లక్షల రూపాయలు నష్టపోయిందని చైర్మన్‌కు తెలిపారు. వెంటనే షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా, రైతులకు పాల బిల్లులు సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, బిల్లులు పొందడానికి రెండు నుండి మూడు నెలల సమయం పడుతుండడంతో దాణా, పశుగ్రాసం కొనుగోలుకు రైతులు అప్పులు చేయవలసి వస్తుందని తెలిపారు. రైతులకు సరైన సమయంలో పాల బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ కొండ తండ మాజీ ఉపసర్పంచ్ ప్రశాంత్ నాయక్, చెన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ఆటంకం

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి తరంగాలు**

బాల్య వివాహాల కారణంగా అమ్మాయిలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిరోహించడంలో ఆటంకం ఏర్పడుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల మూలంగా అమ్మాయిలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిరోహించలేక పోతున్నరన్నారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం కారణంగా శరీరక వృద్ధి కోల్పోతారని, ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. కాబట్టి బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అమ్మాయిలు సైతం బాల్య వివాహాలను వ్యతిరేకించాలని, ఎవరైనా అమ్మాయికి 18 ఏళ్ళు నిండకుండా వివాహం చేసుకోవాలని ఇంట్లో ఒత్తిడి తెస్తే 1098 హెల్ప్ లైన్ కు కాల్ చేయాలన్నారు. అక్టోబర్ చివరి వారం చైల్డ్ మ్యారేజ్ ప్రెవేన్షన్ వీక్ గా పరిగనించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, డీసీపీఓ రాంబాబు, సంక్షేమ శాఖ సిబ్బంది భాస్కర్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కనుగోలు కేంద్రం ప్రారంభం



**వెల్దండ, తరంగాలు**

వెల్దండ మండల ప్రాథమిక సహకార కేంద్రంలో సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు గారు వరి ధాన్యం కనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, మండల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, సన్న కారు చిన్న కారు రైతులకు సహాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ శేఖర్, బర్కత్ పల్లి ఉప సర్పంచ్ నరసింహ, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు





**-మంత్రి కొండ సురేఖ...**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**

కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు.సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలిసి గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని అన్నారు.కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని,కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10 వేల మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నామని, వరంగల్ జిల్లాలో 55 లక్షల రూపాయల వ్యయంతో 550 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నట్లు,అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 116 లబ్ధిదారులకు భద్రత కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు.ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 వేల రూపాయలు,ప్రమాదం జరిగితే 15 వేల రూపాయలు పరిహారం,ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.ముందుగా గీత కార్మికుడు ప్రయోగాత్మకంగాకాటమయ్యా భద్రత కిట్ ధరించి చెట్టు ఎక్కిన తీరును మంత్రి,కలెక్టర్ లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల



పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పాలత, జిల్లా ఆబ్కారీ అధికారి చంద్రశేఖర్,గౌడ సంఘ నాయకులు నర్సయ్య, శ్రీనివాస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించేదుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 118 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ శాఖ కి సంబంధించి భూ సంబంధిత సమస్యల పై 62 దరఖాస్తులు రాగా, జిల్లా వ్యవసాయ శాఖకి 9,జిల్లా ఉపాది కల్పన శాఖకి 6





చొప్పున దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకి సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకి ఎండార్స్ చేస్తూ త్వరగతిన పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేమనే విషయాన్ని సంబంధిత దరఖాస్తుదారునికి తెలియజేయాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ ప్రజావాణి వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తాసిల్దార్ నాగేశ్వర్ రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పుష్పలత, తదితర జిల్లా అధికారులు ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**

**-ఎమ్మెల్యే నాగరాజుని కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులో వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి,శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు అందరు సమన్వయంతో పని చేస్తూ ముందుకెళ్లాలని అన్నారు.విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అర్హులైన జర్నలిస్టులకు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు.ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు కూడా అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్,ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి,ముఖ్య సలహాదారు బిర్రు



కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, కత్తి వేణు కుమార్, ఆభర్ల రాజ కొమురయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం





-రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి గరిష్ట ధరను పొందాలి...
-ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన ప్రతీ బస్తాను కొనుగోలు చేస్తాం...
-రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దు...
-రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ





**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**
రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా లతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంబించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోష దాయకమన్నారు .రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని,దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర,సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళు న్నామన్నారు.రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని,రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు.తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు.ప్రత్తి విక్రయించిన మూడు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్ కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు.

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ**
రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని,రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతు రుణమాఫీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ**
జిల్లావ్యాప్తంగా 27 కొనుగోలు కేంద్రాలను గుర్తించి మొదటి విడతలో 14 కేంద్రాలను వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రారంభించుకుంటున్నామని, మిగిలిన నర్సంపేట నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను వారంలోగా ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సులోచన, పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్,ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, సిసిఐ జనరల్ మేనేజర్ అర్జున్ దుబే,మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, సురేఖ,కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పలతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన ఎంపీ వద్దిరాజు





**తరంగాలు /ఖమ్మం బ్యూరో:**
ఖమ్మం వీడీవోస్ కాలనీలో అయ్యప్ప స్వాముల అన్నప్రసాదం వితరణ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి,తాండ్ర మంజుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 16ఏండ్లుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. అన్నదాన పీఠ స్ఫూర్తిదాత పగడాల కిశోర్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరై అయ్యప్పస్వామికి భక్తి ప్రపత్తులతో హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు స్వాములతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, తాండ్ర మంజుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ను ఘనంగా సన్మానించారు.



## పాల్వంచలో సోమవారం పలు కార్యక్రమాల్లో

# పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
పాల్వంచ పట్టణంలో సోమవారం జరిగిన పలు కార్యక్రమాల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.పాత పాల్వంచలో ముదిరాజ్ సంఘం నాయకులు అక్కల సీతారామయ్య మనుమడి వివాహ రిసెప్షన్ లో కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. టీపీఎస్ కార్మికుడు, కొమ్ముగూడెం ( గొల్లగూడెం ) నివాసి బొల్లి సమ్మయ్య దశదిన కర్మలో కొత్వాల



శ్రీనివాసరావు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.రిటైర్డ్ హెడ్ మాస్టర్ నంది వీరభద్రం తల్లి ఇటీవల మరణించగా సోమవారం కొత్వాల వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, సుధాకర్, వీరయ్య, వాసుమల్ల సుందర్ రావు,దారా చిరంజీవి,పైడిపల్లి మహేష్, సరవర్, సాంబయ్య, మొగిలి సంధ్య, హబీబ్,మొగిలి రమేష్, సరవయ్య,పాశం గోపాల రావు, యడ్ల ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

-ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా.




**తరంగాలు/తొర్రూరు:**
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏబీవీపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు..ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ గత మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని,పేద,మద్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కేవలం స్కాలర్ షిప్ మీదనే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని అలాంటి వారికి ఉన్నత విద్య ను దూరం చేసేలా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది జూనియర్ ,డిగ్రీ, మరియు ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయని వాటిపై ఆధారపడ్డ వేలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారు అని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవిపి నాయకులు మహేష్,రవి, గణేష్,మనోజ్, కార్తీక్,సాయి, శ్రీకాంత్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లి రాధమ్మకు ఎంపీ రవిచంద్ర నివాళి



**తరంగాలు/ఖమ్మం బ్యూరో :**
ప్రముఖ కిసాన్ ఆటో మొబైల్స్ యజమాని చల్లపల్లి శ్రీనివాస్ మాతృమూర్తి చల్లపల్లి రాధమ్మ ఇటీవల మృతి చెందింది.విషయం తెలుసుకున్న రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాధమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాధమ్మ కుమారులతో పాటు స్థానిక నాయకులు,మాజీ ఎంపిటీసి బానోత్ కృష్ణ,బానోత్ వీరన్న, రమేష్,ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొరిపిరాలలో ఉపాధి హామీ

# పనుల గుర్తింపు కార్యక్రమం

**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల గ్రామపంచాయతీలో సోమవారం రోజున ఉపాధి హామీ ప్లానింగ్ ప్రాసెస్ లో భాగంగా వరద కాలువ పుడికతీత పనులు మరియు చెరువు మట్టి పూడికతీత పనులను గుర్తించినారు.ఈ పనుల గుర్తింపు కార్యక్రమంలో ఉపాధి హామీ అదనపు కార్యక్రమాధికారీ బోడిగే రమేష్ గౌడ్, సాంకేతిక సహాయకులు జెమాండ్ల యాదిరెడ్డి, సీనియర్ మేటు కొంతం గొపిరెడ్డి పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ హోదాల్లో పనిచేస్తు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల చిత్ర పటాలకు సిఐ పి సోలోమన్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని అన్నారు. అనంతరం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎఏస్సై సైదులు,పోలీస్ కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# ఫోన్‌పేలో ఏఐ ఎఫెక్ట్..
# ఆ విభాగంలో 60 శాతం ఉద్యోగుల కోత..!

ప్రముఖ ఫిన్ టెక్ సంస్థ ఫోన్ పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్ లో భారీగా కోతలు విధించింది. గత ఐదేండ్లలో 60 శాతం సపోర్టింగ్ స్టాఫ్ ను తొలగించేసింది. సంస్థ సపోర్టింగ్ స్టాఫ్ 1100 మంది ఏజెంట్ల నుంచి 400 మందికి పడిపోయిందని ఫోన్‌పే వార్షిక నివేదికలో తెలిపింది. ఏఐ పవర్డ్ సొల్యూషన్స్ దిశగా అడుగులేస్తున్న ఫోన్‌పే లావాదేవీలు 2018-19 నుంచి 2023-24 మధ్య 40 రెట్లు పెరిగాయి. ఏఐ ఆధారిత చాట్ బోట్ల ద్వారా ఆటోమేటెడ్ కస్టమర్ సర్వీసులో సమర్థత పెరిగిందని ఫోన్‌పే తన నివేదికలో పేర్కొంది.ఇదిలా ఉంటే 2022-23తో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో నష్టాలను తగ్గించుకున్నట్లు ఫోన్‌పే వివరించింది. 2022-23లో రూ.2792 కోట్ల నష్టాలు వాటిల్లితే, గత ఆర్థిక సంవత్సరంలో రూ.1996 కోట్లకు దిగి వచ్చింది. 2022-23లో రూ.3085 కోట్ల ఆదాయం సముపార్జిస్తే, గత ఆర్థిక సంవత్సరం 85.5 శాతం పెంచుకుని రూ.5,725 కోట్లకు చేరుకున్నది. ఇందులో 10 శాతం డిజిటల్ పేమెంట్ సబ్సిడీ రూపంలో ప్రభుత్వం నుంచి ఆదాయం వచ్చింది.

# చైనా, యూరప్ లలో ఉద్యోగులను తొలగించనున్న నోకియా!




ప్రపంచ వ్యాప్తంగా పలు కార్పోరేట్ కంపెనీలు గత కొంత కాలంగా ఉద్యోగాల్లో కోత విధిస్తున్నాయి. తాజా బహుళజాతి టెలీ కమ్యూనికేషన్ సంస్థ నోకియా గ్రేటర్ చైనా అంతటా దాదాపు 2,000 మందిని తొలగించేందుకు రంగం సిద్ధం చేసింది. ఖర్చులను తగ్గించే ప్రయత్నాలలో భాగంగా యూరప్‌లో మరో 350 ఉద్యోగాలను తగ్గించాలని యోచిస్తోందని సమాచారం. ఐరోపాలో 350 మంది ఉద్యోగులను తొలగించేందుకు సంప్రదింపులు ప్రారంభించినట్లు నోకియా ప్రతినిధి ధృవీకరించారు. అయితే గ్రేటర్ చైనాపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. డిసెంబర్ 2023 నాటికి, నోకియా వార్షిక నివేదిక ప్రకారం గ్రేటర్ చైనాలో 10,400 మంది ఉద్యోగులు, ఐరోపాలో 37,400 మంది ఉద్యోగులు ఉన్నారు. ఒకప్పుడు నోకియాకు రెండవ అతిపెద్ద మార్కెట్ ఉన్న దేశం చైనా. కానీ పాశ్చాత్య దేశాలు 2019 నుండి హువాయ్ ని నిషేధించడం ప్రారంభించిన తర్వాత, నోకియా మరియు ఎరిక్సన్ రెండింటికీ చైనీస్ టెలికాం ఆపరేటర్ల నుండి ఒప్పందాలు తగ్గాయి. గత సంవత్సరం నోకియా ఉద్యోగ కోతలను ప్రకటించినప్పుడు, దాని మొత్తం ఉద్యోగుల సంఖ్య దాదాపు 86,000. అయితే 2026 నాటికి 72,000 %-% 77,000 మధ్య ఉద్యోగులకు తగ్గించాలని ప్రణాళిక వేసినట్లు సమాచారం. ప్రస్తుతం నోకియాలో 78,500 మంది ఉద్యోగులు ఉన్నారని అధికార ప్రతినిధి చెప్పారు.

# మారుతి నుంచి స్విఫ్ట్ బ్లిట్జ్ ఆవిష్కరణ..
# రూ.6.49 లక్షల నుంచి షురూ..!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఫెస్టివ్ సీజన్ సందర్భంగా దేశీయ మార్కెట్లోకి తన పాపులర్ హ్యాచ్ బ్యాక్ కారు 'స్విఫ్ట్ బ్లిట్జ్ ఎడిషన్ ఆవిష్కరించింది. స్విఫ్ట్ బ్లిట్జ్ కారు ఐదు వేరియంట్లు -ఎల్ఎక్స్ఐ, వీఎక్స్ఐ, వీఎక్స్ఐ ఏఎంటీ, వీఎక్స్ఐ (ఓ), వీఎక్స్ఐ (ఓ) ఏఎంటీ వేరియంట్లలో లభిస్తుంది. రేర్ అండర్ బాడీ స్పాయిలర్, స్పాయిలర్ ఆన్ బూట్, ఫాగ్ ల్యాంప్స్, ఇల్యూమినేటెడ్ డోర్ సిల్స్, డోర్ విజర్, సైడ్ మౌల్డింగ్ తదితర ఫీచర్లు ఉంటాయి. లేయర్ వేరియంట్ స్విఫ్ట్ కార్ల విక్రయాలపై రూ.49,884 విలువైన 'బ్లిట్జ్' కిట్ అందచేస్తోంది. ఈ కారు ధర రూ.6.49 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.8.02 లక్షల (ఎక్స్ షోరూమ్0 వరకూ పలుకుతుంది. మారుతి ఎరీనా డీలర్ల వద్ద లిమిటెడ్ పీరియడ్ ఈ స్విఫ్ట్ బ్లిట్జ్ లభిస్తుంది.మారుతి స్విఫ్ట్ బ్లిట్జ్ కారు 1.2 లీటర్ల త్రీ సిలిండర్ పెట్రోల్ వేరియంట్ ఇంజిన్ 82 హెచ్పీ విద్యుత్, 112 ఎన్ఎం టార్క్, సీఎన్జీ వేరియంట్ ఇంజిన్ 70 హెచ్పీ విద్యుత్, 112 ఎన్ఎం టార్క్ వెలువరిస్తాయి. ఈ కారు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లలో లభిస్తుంది. ఫెస్టివ్ సీజన్ నేపథ్యంలో ఇటీవల స్విఫ్ట్ బ్లిట్జ్ తోపాటు బాలెనో రీగల్ ఎడిషన్, గ్రాండ్ విటారా డొమినియన్ ఎడిషన్, వ్యాగన్ ఆర్ వాల్ట్జ్ ఎడిషన్, ఇగ్నిస్ రేడియన్స్ వేరియంట్లను మారుతి ఆవిష్కరించింది.

## స్పోర్ట్స్

# పుణె టెస్టుకు తుదిజట్టులో మార్పులు




ప్రతికూలత పరిస్థితుల్లోనూ బంగ్లాదేశ్‌తో రెండో టెస్టు గెలిచిన జోరు, న్యూజిలాండ్‌పై మెరుగైన రికార్డుతో.. మూడు టెస్టుల సిరీస్‌ను ఘనంగా ఆరంభించాలని భారత్ ఉత్సాహంతో బరిలోకి దిగింది. కానీ బెంగళూరు టెస్టులో ఊహించని పరాభవం. టీమిండియాపై కివీస్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అంతేగాక సొంతగడ్డపై పటిష్టమైన రోహిత్‌సేనను 46 పరుగులకే కుప్పకూల్చింది. అయితే టెస్టు సిరీస్‌ను నిలుపుకోవాలంటే గురువారం నుంచి ప్రారంభంకానున్న రెండో టెస్టులో భారత్ తప్పక సత్తాచాటాలి. కివీస్‌ను చిత్తు చేసి సిరీస్‌పై గురిపెట్టాలి. ఈ నేపథ్యంలో పుణె టెస్టుకు తుదిజట్టులో మార్పులు చేయాలని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ భావిస్తున్నారు. అంతేగాక స్పిన్ పిచ్‌తోనూ ప్రత్యర్థికి కళ్లెం వేయాలని వ్యూహాలు రచిస్తున్నారు. మెడనొప్పితో శుభ్‌మన్ గిల్ అందుబాటులో లేకపోవడంతో జట్టులోకి వచ్చిన సర్ఫరాజ్ బెంగళూరు టెస్టులో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైనప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో 150 పరుగులు సాధించాడు. ఈ కీలక ఇన్నింగ్స్ తర్వాత సర్ఫరాజ్‌ను తుదిజట్టు నుంచి తప్పించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కేఎల్ రాహుల్‌ను తప్పించి సర్ఫరాజ్‌ను జట్టులో కొనసాగించాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. అయితే గిల్ పూర్తిగా కోలుకోకపోతే మాత్రం రాహుల్‌కు అవకాశం ఇవ్వనుంది. కాగా, బెంగళూరు టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన రాహుల్ రెండో ఇన్నింగ్స్‌లో 12 పరుగులు చేశాడు. బ్యాటింగ్ ఆర్డర్‌ను మరింత బలోపేతం చేయడానికి కుల్‌దీప్ యాదవ్ స్థానంలో ఆల్‌రౌండర్‌ను తీసుకోవాలని భారత జట్టు యాజమాన్యం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో అక్షర్ పటేల్ పుణె టెస్టులో తుదిజట్టులోకి రానున్నాడు. అక్షర్ బంతితో పాటు బ్యాటుతోనూ సత్తాచాటగలడు. అయితే తొలి టెస్టులో కుల్‌దీప్ మూడు వికెట్లు తీసినప్పటికీ ధారళంగా పరుగులు సమర్పించుకున్నాడు. కాగా, రిషభ్ పంత్‌కు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తే ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు అందుకోనున్నాడు. రాహుల్‌కు గ్లవ్స్ అందించి వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకునే ప్లాన్-బీని కూడా గంభీర్-రోహిత్ కలిగి ఉన్నారు. మొదటి టెస్టు ఓటమి వాషింగ్టన్ సుందర్ జట్టుకు ఎంపికైన సంగతి తెలిసిందే. తుది జట్టు(అంచనా) రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్/ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు: రోహిత్ శర్మ(కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్.

# మూడేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి వాషింగ్టన్ సుందర్




న్యూజిలాండ్‌తో బెంగళూరు టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి తర్వాత, పవర్ ఫుల్ ఆల్ రౌండర్ భారత జట్టులో చేరాడు. వాషింగ్టన్ సుందర్‌కు రెండో, మూడో టెస్టు మ్యాచ్‌ల్లో టీమిండియాలో చోటు దక్కింది. పుణెలో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్‌కి ముందు భారత జట్టులో చేరనున్నాడు. వాషింగ్టన్ సుందర్‌తో సహా ఎవరైనా డ్రాప్ అవుతారా లేదా అనేది వెల్లడించలేదు. టీమ్‌లో వాషింగ్టన్ సుందర్ చేరికపై మాత్రమే ఉన్నాయి. న్యూజిలాండ్‌తో జరిగిన బెంగళూరు టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చాలా పేలవంగా ఉండడంతో ఆ జట్టు ఓటమి పాలైంది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌటైంది. దీనికి సమాధానంగా న్యూజిలాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 402 పరుగులకు ఆలౌటైంది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులు చేసినప్పటికీ న్యూజిలాండ్‌కు పెద్దగా లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కారణంగా, కివీస్ జట్టు కేవలం 107 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే అందుకుంది. కివీస్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఈ లక్ష్యాన్ని చాలా సులభంగా సాధించారు. టీం ఇండియా ఓటమి తర్వాత ఇప్పుడు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుని వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకుంది. వాషింగ్టన్ సుందర్ ఇంతకుముందు భారత్ తరపున టెస్టులు ఆడాడు. అతని ప్రదర్శన చాలా బాగుంది. అయితే, అతను 2021లో తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. చాలా కాలం తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. ఇప్పుడు వాషింగ్టన్ సుందర్ ప్లేయింగ్ ఎలెవన్ లో చోటు దక్కించుకుంటాడా లేదా అనేది చూడాలి. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి తర్వాత, భారత జట్టు ఖచ్చితంగా రెండో మ్యాచ్‌లో గెలిచి పునరాగమనం చేయాలని కోరుకుంటుంది. మరి రెండో టెస్ట్ ప్లేయింగ్ 11లో ఎవరిని పక్కన పెడతారు, ఎవరికి ఛాన్స ఇస్తారో చూడాలి..

# డబుల్ సెంచరీతో చెలరేగిన పుజారా..



భారత టెస్టు బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర్ పుజారా టెస్టు జట్టుకు దూరమైనా అతని ప్రదర్శన ఏ మాత్రం తగ్గలేదు. తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాడు. తాజాగా.. ఆయన ఆడుతున్న రంజీ ట్రోఫీ 2024లో డబుల్ సెంచరీ సాధించాడు. పుజారా ప్రస్తుతం సౌరాష్ట్రకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన ఎలైట్ గ్రూప్ %ఐ% మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో అతను అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించి జట్టు స్కోరును పెంచాడు. ఛత్తీస్‌గఢ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో పుజారా డబుల్ సెంచరీ సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇది అతనికి 18వ డబుల్ సెంచరీ. దీంతో.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో పుజారా నాల్గవ స్థానానికి చేరుకున్నాడు. 17సార్లు డబుల్ సెంచరీలు చేసిన హెర్బర్ట్ సట్‌క్లిఫ్, మార్క్ రాంప్రకాష్‌లను వెనక్కి నెట్టాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన రికార్డు డాన్ బ్రాడ్‌మన్ పేరిట 37 సార్లు ఉంది. మరోవైపు.. ఈ ఇన్నింగ్స్‌తో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 27,000 పరుగుల మైలు రాయిని అందుకున్నాడు



# పెళ్లిపనులతో నటి శోభిత బిజీ

## మొదలైన హల్దీ కార్యక్రమం

తెలుగు నటి శోభితా ధూళిపాళ్ల తన పెళ్లి పనులు మొదలుపెట్టింది. టాలీవుడ్ నటుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. సమంతతో విడిపోయిన అనంతరం శోభితాతో ప్రేమలో పడ్డాడు నాగా చైతన్య. రీసెంట్‌గా వీరి ఎంగేజ్‌మెంట్ కూడా జరిగింది. నవంబర్‌లో వీరి పెళ్లి జరుగనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన పెళ్లికి సంబంధించి ఇప్పటినుంచే పనులు మొదలు పెట్టింది ఈ భామ. తాజాగా తన హల్దీ వేడుక కోసం కుటుంబ సభ్యులతో కలిసి వైజాగ్‌లోని తన ఇంట్లో పసుపు దంచుతున్న ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే పసుపు దంచడం దగ్గరికి వచ్చిందంటే పెళ్లి కూడా త్వరలోనే ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సినిమాల విషయానికి వస్తే.. లవ్ సితార అంటూ రీసెంట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది శోభితా ధూళిపాళ్ల . ఈ చిత్రం ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. నాగ చైతన్య విషయానికి వస్తే.. ప్రస్తుతం చందూ మొండేటితో తండేల్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుంది.

# ప్రత్యేక ఆకర్షణగా ర్యాంప్‌పై మృణాళ్ ఠాకూర్ మెరుపులు

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్ ప్లేలో ఉంటుంది బాలీవుడ్ భామ మృణాళ్ ఠాకూర్ . బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది ఈ మరాఠీ ముద్దుగుమ్మ. ఎప్పటికప్పుడు మెస్మరైజింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంది మృణాళ్ ఠాకూర్. ఈ బ్యూటీ తాజాగా బాంబ్వే టైమ్స్ ఫ్యాషన్ వీక్ 2024లో సందడి చేసింది.సిల్వర్ కోటెడ్ ఫ్లోరల్ డిజైన్డ్ వైట్ కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ ర్యాంప్ వాక్ చేసింది. అనూష రెడ్డి స్టన్నింగ్ అవుట్ ఫిట్‌లో ధగ ధగ మెరిసిపోతూ ఫ్యాషన్ వీక్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఫొటోలు, విజువల్స్ ఇప్పుడు నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం హిందీలో  లో నటిస్తుండగా.. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. కాగా కొన్ని రోజుల క్రితం పాపులర్ కోసం కెమెరాకు స్టన్నింగ్ ఫోజులివ్వగా.. బ్లాక్ అండ్ గ్రీన్ కాస్ట్యూమ్స్‌లో మెరిసిపోతున్న మృణాళ్ ఠాకూర్ స్టిల్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తున్నాయి.







# వరుణ్ తేజ్ 'మట్కా' నుంచి సలోని ఫస్ట్ లుక్ రిలీజ్

రాయే రాయే రాయే రాయే రాయే సలోని జాము రాతిరేలా సందుచూసి జంప్ జిలాని అంటూ కుర్రకారుని ఉర్రుతలు ఊగించిన టాలీవుడ్ భామ సలోనీ చాలా రోజులకు తెరపై కనిపించబోతుంది. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మట్కా . వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం నుంచి తాజాగా సలోని ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రంలో సలోని పద్మ అనే పాత్రలో నటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు పలాస 1978 సినిమా ఫేం కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# 23న ప్రభాస్ బర్త్‌డే వేడుకలు

## భారీ ఏర్పాట్లలో అభిమనా సంఘాలు

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరో ఎవరంటే వెంటనే గుర్తొచ్చేది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. గతేడాది సలార్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఇతడు.. లేటెస్ట్‌గా కల్కి 2898 ఏడీతో మరో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం ఈ రెండు సినిమాలకు సీక్వెల్స్ రానున్నాయి. అయితే సినిమాలతో పాటు ప్రభాస్ మరో మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్‌డే కావడంతో ఇప్పటినుంచే వేడుకలు మొదలుపెట్టారు అభిమానులు. ఇక బర్త్‌డే రోజు అతడు నటించే సినిమాల నుంచి అప్‌డేట్‌లు కూడా రానున్నాయి. ఇదిలావుంటే డార్లింగ్ బర్త్‌డే కానుకగా రాజాసాబ్ నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయబోతు న్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అగ్ర కథానాయకుడు ప్రభాస్ వేదికలపై చాలా తక్కువ మాట్లాడతారు. ఇక ఇంటర్వ్యూలు, టాక్ షోలకు రావడం కూడా అరుదే. అలాంటిది చాలా రోజుల తర్వాత 'సిరివెన్నెల' సీతారామశాస్త్రిని గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న 'నా ఉచ్ఛ్వాసం కవనం ' కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు. 'లిరిక్ దాని అందం. అర్థం. రాసేవాళ్లకు ఉన్న విలువ ఏంటో తెలియజెప్పిన వ్యక్తి 'సిరివెన్నెల' అని కొనియాడారు. ఆదివారం ఉదయం 9గంటలకు ఈటీవీలో ఈ కార్యక్రమం ప్రసారం కానుంది. ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లోనూ స్ట్రీమింగ్ కానుంది.



# అభిమానులతో సూర్య, దిశాపటానీ సెల్ఫీ..

## ఇంతకీ కంగువ టీం ఎక్కడుందో తెలుసా..?



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ . సూర్య 42వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. కంగువ నవంబర్ 14న తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడులవుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో సూర్య టీం బిజీగా ఉంది. సూర్య కంగువ టీం ప్రమోషన్స్‌లో భాగంగా నార్తిండియా టూర్‌లో బిజీగా ఉంది. ఇందులో భాగంగా నేడు ఢిల్లీలో సందడి చేసింది. ప్రమోషనల్ ఈవెంట్ ఏర్పాటు చేసిన కాలేజ్ గ్రౌండ్‌కు అభిమానులు, మూవీ లవర్స్ పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సూర్య, డిశాపటానీ, బాబీ డియోల్ స్టేజీపై నుంచి అభిమానులతో కలిసి సెల్ఫీ దిగి సందడి చేశారు. ఇప్పుడీ ఫొటోలు, వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com